తేది:13.06.2017

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని ఎమెనో భవనం సెమినార్ హాలులో డా.సి.నారాయణరెడ్డి మృతి పట్ల సంతాప సభను నిర్వహించారు. వర్శిటీ తెలుగు శాఖ విభాగాధిపతి డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్శిటీ అధ్యాపక సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం వహించారు. ఈ సందర్భంగా ప్రచురణల కేంద్రం సంచాలకులు **ఆచార్య డి.వి.శ్రవణ్ కుమార్** మాట్లాడుతూ.... జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా.సి.నారాయణరెడ్డి లేనిలోటు తెలుగు రాష్ట్రాలకే కాకుండా ప్రపంచంలోని తెలుగువారందరికీ తీరని లోటని అన్నారు. నాటితరం కవుల నుండి నేటి నవతరం కవుల వరకూ అందరితో పోటీపడుతూ, కాలంతో పోటీపడుతూ కవిత్వం రాశారని పేర్కొన్నారు. నాటిపద్య కవిత్వం నుండి నేటి అధునిక వచన కవిత్వం వరకు కథా గేయాలు, గేయనాటికలు, సాహిత్య విమర్శ, రుబాయిలు, గజళ్లు ఇలా అనేక ప్రక్రియల్లో పుంఖానుపుంఖలంగా రచనలు చేసి తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన 'లిటరరీ లెజెండ్'గా అభివర్ణించారు. కవిత్వం, వ్యక్తిత్వం, మానవత్వం మూడు మూర్తీభవించిన సినారె లేని లోటు తెలుగు సాహిత్య రంగానికి తీర్చలేనిదని తెలిపారు. **డా.ఎ.కె.వేణుగోపాలరెడ్డి** మాట్లాడుతూ.... బాల్యం నుంచే సాహిలీ రంగం అంటే అసక్తి ఉన్న డా.సి.నారాయణరెడ్డి కవిగా, రచయితగా, మృధుభాషిగా, మానవతావాదిగా, అధికారభాషా సంఘం అధ్యక్షులుగా, తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఉపకులపతిగా, రాజ్యసభ సభ్యునిగా ఇలా ఎన్నో రంగాల్లో సేవలందించి, 1988లో రచించిన 'విశ్వంభర' కావ్యానికి ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ అవార్డు పురస్కారం అందుకున్నారన్నారు. 1961 మార్చి 10న సినీ గీతాల రచనను ప్రారంభించి 3500లకు పైగా గేయాలను రచించారన్నారు. తెరవెనుకే గాక తెరముందు మూగజీవులు, శభాష్ పాపన్న, తూర్పుపడమర, మొగుడూపెళ్ళాము చిత్రాల్లో అతిథి పాత్రలో నటించి తెలుగు సాహితీ లోకం అనే ఉద్యానవనంలో నవపారిజాతాలను పుష్పింపజేశారన్నారు. ఈ కార్యక్రమంలో అచార్య కె.శారద, డా.జె.వి.సత్యవాణి, డా.విగోపాల్, డా.పి.మురళీకృష్ణారెడ్డి, డా.మల్లేశప్ప, టి.వెంకటస్వామి, డా.కేశవమూర్తి, డా.అంజయ్యతో పాటు వివిధ శాఖల అధ్యాపక బృందం, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



